**STUDENT STUDY PROJECT**

# TITLE: DALIT MOVEMENT IN HYDERABAD STATE: BHAGYA REDDY VARMA- A CASE STUDY

*D.Madhukar* *G.Sandeep*

*G. Harish* *M. Shiva*

*M. Bharathi* *G. Tharun Kumar*

**Submitted to**

**THE DEPARTMENT OF HISTORY**

**GOVERNMENT DEGREE COLLEGE, HAYATHNAGAR**

**RANGA REDDY DIST, TELANGANA**

# Declaration

We hereby declare that the Study –Project entitled Dalit Movement in Hyderabad state: Bhagya Reddy Varma- a case study is our own work , conducted under supervision of Sri N. Mallesham, Asst.Prof. of History , Government Degree College Hayathnagar, Ranga Reddy(District) is submitted by us in partial fulfilment of the requirement for the student –study project as a part of Jignasa Study – Projects 2019-20, Sponsored by the Commissionerate of Collegiate Education , Hyderabad, TS.

| | | | |
|---|---|---|---|
| 1.18012037129005 | D. Madhukar | B.A. | HEP III Sem. |
| 2. 18012037129006 | G. Harish B.A. | B.A. | HEP III Sem. |
| 3. 18012037129007 | G. Sandeep B.A. | B.A. | HEP III Sem |
| 4. 18012037129010 | M. Shiva B.A. | B.A. | HEP III Sem |
| 5. 18012037092001 | G. Tharun Kumar | B.A. | HEP III Sem |
| 6. 203718352003 | M. Bharathi | B. A. | EPCA III Sem. |

# CERTIFICATE

This is to certify that the study project titled "Dalit Movement in Hyderabad State: Bhagya Reddy Varma- a case study is a bonafide work done by the following students in partial fulfilment of the requirement for the **student –study project as a part of Jignasa Study – Projects -2019 -20,** Sponsored by the Commissioner of Collegiate Education , Hyderabad, TS.

| | | | |
|---|---|---|---|
| 1.18012037129005 | D. Madhukar | B.A. | HEP III Sem. |
| 2. 18012037129006 | G. Harish B.A. | B.A. | HEP III Sem. |
| 5. 18012037129007 | G. Sandeep B.A. | B.A. | HEP III Sem |
| 18012037129010 | M. Shiva B.A. | B.A. | HEP III Sem |
| 5. 18012037092001 | G. Tharun Kumar | B.A. | HEP III Sem |
| 6. 203718352003 | M. Bharathi | B. A. | EPCA III Sem. |

Place: Hayathnagar

Supervisor

Date : 23 -11-2019

# ACKNOWLEDGEMNTS

We sincerely thank Sri N. Mallesham, Assistant Professor in History, who has given the task and guided us for the completion of this project.

We, further thank Dr. J. Rajaram, Principal, Govt. Degree College, Hayathnagar for his support and encouragement. We, specially thank Commissioner for Collegiate, Education, Telangana state for providing us a great Platform JIGNASA to exhibit our work.

| | | | |
|---|---|---|---|
| 1.18012037129005 | D. Madhukar | B.A. | HEP III Sem. |
| 2. 18012037129006 | G. Harish B.A. | B.A. | HEP III Sem. |
| 6. 18012037129007 | G. Sandeep B.A. | B.A. | HEP III Sem |
| 18012037129010 | M. Shiva B.A. | B.A. | HEP III Sem |
| 5. 18012037092001 | G. Tharun Kumar | B.A. | HEP III Sem |
| 6. 203718352003 | M. Bharathi | B. A. | EPCA III Sem. |

# విషయసూచిక


1. దళిత ఉద్యమం 1

2. పరికల్పన 1

3. లక్ష్యాలు –ఆశయాలు 1

4. పరిశోధన పద్ధతులు 2

5. 19,20వ శతాబ్దంలో దళిత ఉంద్యమం 2

6. హైదరాబాద్ స్టేట్ లో దళితఉద్యమం - భాగ్యరెడ్డివర్మ 3

7. గమనించిన అంశాలు 6

8. ముగింపు 6

9. References 8

12.Annexure 9

# హైదరాబాద్ స్టేట్ లో దళిత ఉద్యమాలు -భాగ్యరెడ్డి వర్మ ఒక పరిశీలన

**దళిత ఉద్యమం :** భారతదేశంలో సామాజిక ,ఆర్థిక ,రాజకీయ హోదాను నిర్ణయించడంలో కుల వ్యవస్థ ప్రధాన పాత్ర పోషిస్తుంది . కుల వ్యవస్థ ప్రత్యేకమైనది. ప్రపంచంలోనే ప్రత్యేకత కలిగిన వాటిలో ఇది ఒకటి. అగ్ర కులాలు సామాజిక గౌరవం ,హక్కులు ,యాజమాన్యం ,విద్య మొదలైన వాటిని పొందగలుగుతున్నారు .తక్కువ కులాలవారు విధులు , బాధ్యతలు, అవమానాలు భరించవలసివస్తుంది .భారతీయ సమాజంలో క్రింది తరగతి ప్రజలైన దళితులు జీవితంలో పేదరికం ,ఆర్థిక వెనకబాటుతనం వంటి దుర్భర పరిస్థితులను అనుభవిస్తున్నారు .వీరు వివక్షతకు గురి కాబడి ఆత్మ గౌరవాన్ని ,సమానత్వాన్ని ,సమాన అవకాశాలను పొందలేక పోతున్నారు .

దోపిడి ,అణచివేత ద్వారా నిమ్న జాతుల హక్కుల నిరాకరణకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమాలను ''దళిత ఉద్యమాలు '' అంటారు .''దళిత'' అనే పదం మొదటిసారిగా డా|| బి .ఆర్ అంబేద్కర్ '' బహిష్కృత్ భారత్ ''అనే పత్రికలో అణిచివేయబడిన ,వెలివేసిన ,అణగారిన ,బలహీన వర్గాల ప్రజలను ఉద్దేశించి వాడటం జరిగింది ఈ దళిత అనే పదం అంటరాని జీవితాల విరిగిన ,హింసించబడిన అసంపూర్ణమైన ప్రజల జీవనాన్ని సూచిస్తుంది ,తరువాత ఈ పదాన్ని 1970 దశకంలో మహారాష్ట్రలో బుద్ధిజాన్ని ప్రవచించే నియోబుద్ధిష్టులు వాడారు . సమకాలీన భారత సమాజంలోని అణగారిన వర్గాల ప్రజల హక్కుల ప్రస్తావన ''దళిత '' అనే పదం ద్వారా ప్రస్తావించడం పరిపాటిగా మారింది. దళిత ఉద్యమ ప్రధాన లక్ష్యం స్వేచ్ఛ ,సమానత్వం , సౌభ్రాతృత్వం ,న్యాయం వంటి భావాల ద్వారా సామాజిక పరివర్తన తీసుకువచ్చి భారతదేశంలో సమసమాజాన్ని నిర్మించటం.

**పరికల్పన :**అసఫ్ జాహీ వంశస్తులు హైదరాబాద్ సంస్థానాన్ని సుమారు 224 సం.రాలు పరిపాలించారు .నిజాం- ఉల్ -ముల్క్ మొగలుల పాలన నుంచి దక్కన్ కు విముక్తి కల్పించి 1724 సం .లో స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించినాడు .హైదరాబాద్ సంస్థానాన్ని నిజాం -ఉల్ -ముల్క్ ,నాసర్ జంగ్ ,సలాబత్ జంగ్ ,నిజాం అలీఖాన్ ,మీర్ ఉస్మాన్ అలీఖాన్ వరసగా పరిపాలించారు .224 సం .రాల నిజాం పరిపాలనలో నిమ్నజాతులకు విద్య , ఉద్యోగ ,రాజకీయ ,ఆర్థిక ,సామాజిక రంగంలో ఏమైన మేలు జరిగిందా ?ఒక వేళ జరిగితే నిమ్నవర్గాల పొందిన ఫలాలు ?దళిత ఉద్యమాలు నిమ్నజాతుల ఉన్నతికి చేసిన కృషి ఏమిటి దాని పరిణామాలు .

**లక్ష్యాలు -ఆశయాలు :-**ప్రస్తుత స్టడీ ప్రాజెక్టు హైదరాబాద్ స్టేట్ లో దళిత ఉద్యమాలు -భాగ్యరెడ్డి వర్మ ఒక పరిశీలన'' లక్ష్యం దళిత ఉద్యమాలు సమసమాజ స్థాపనకు కృషి ,దళిత ఉద్యమాల లక్ష్యం సమాజంలో దళితులకు గుర్తింపు మరియు ఆత్మ గౌరవాన్ని పెంపొందించటం మరియు అసమానతలకు వివక్షతకు ,నిచ్చెన మెట్ల కుల వ్యవస్థకు మూలమైన సామాజిక వ్యవస్థను తిరస్కరించడం .

**పరిశోధన పద్ధతులు :**-'' హైదరాబాద్ రాష్ట్రం లో దళిత ఉద్యమాలు -భాగ్యరెడ్డివర్మ ఒక పరిశీలన '' అనే పరిశోధన పత్రం ప్రాధమికంగా సెకండరీ ఆధారాలను ఆధారంగా చేసుకొని పరిశీలన చేయనైనది. నిజాం రాజ్యంలో 1900 సం .నుండి మొదలుకొని 1950 సం రాల మధ్య కాలంలో భాగ్యరెడ్డివర్మ, అరిగే రామస్వామి ,బి యస్ .వెంకటరామ , బత్తుల శ్యాంసుందర్ ,సుండ్రు వెంకయ్య ,టీయ భీమన్న ,కుసుమ ధర్మన్న ,జ్వాలా రంగస్వామి, గుఱ్ఱం జాషువా నక్క చిన్న వెంకయ్య , J H సుబ్బయ్య , P R వెంకటస్వామి మొదలైన దళిత నాయకులు దళిత ఉద్యమానికి నాయకత్వం వహించారు .ప్రస్తుత పరిశోధన 'హైదరాబాద్ రాష్ట్రం లో దళిత ఉద్యమాలు - భాగ్యరెడ్డి వర్మ ఒక పరిశీలనలో " దళిత నాయకుడు భాగ్యరెడ్డి వర్మ కు పరిమితమైనది .ఇతడు హైదరాబాద్ సంస్థానానికి చెందిన దళిత నాయకుడు .

**19,20వ శతాబ్దంలో దళిత ఉంద్యమం :** భారతదేశ చరిత్రలో అస్పృశ్యులుగా ,చండాలులుగా,పంచములుగా ,అవర్ణులుగా ,బానిసలుగా పిలువబడే దళితులకు ,అగ్రకులాల దౌర్జన్యానికి మధ్య అనేక సైద్ధాంతిక పోరాటాలు జరిగాయి .ప్రాచీన కాలంలో సామజిక అసమానతలకు ,వర్ణ వివక్షతకు వ్యతిరేకంగా చార్వాకులు ,లోకయాత ,జైన ,బౌద్ధ మతాలు తిరుగులేని పోరాటాలు చేశాయి. గౌతమ బుద్ధుడు సంఘ సంస్కరణ ద్వారా సమానత్వాన్ని సాధించడంలో దళిత వర్గాలకు సైతం భాగస్వామ్యం కల్పించాడు . గౌతముని కులరహిత సమాజ భావన ఆధునిక దళిత ఉద్యమాలకు దశ ,దిశ నిర్దేశకాలను సూచిస్తూ ప్రేరణగా నిలిచింది .మధ్యయుగం నాటి భక్తి ఉద్యమ కారులు సంత్ రవిదాస్ ,కబీర్ దాస్ వంటి వారు కులవ్యవస్థను తూలనాడారు .వీరు తమ బోధనల ద్వారా కుల రాక్షసి కోరలను పీకివేయడానికి ప్రయత్నించారు .అయినప్పటికీ ,భారత సామాజిక వ్యవస్థలో కులం అంటరానితనం పాటించబడుతూ అగ్రకుల ఆధిపత్యం కొనసాగుతూనే ఉన్నది .

19 వ శతాబ్దం చివరి భాగం లో దళితులలో చైతన్యం తీసుకురావటానికి దేశం నలుమూలల ప్రయంత్నంలు జరిగాయి .జ్యోతిరామఫూలే మహారాష్ట్ర లో దళితులకు విద్యావకాశాలు కల్పించి చైతన్య వంతులను చేయడానికి సత్యశోధన సమాజాన్ని స్థాపించి సంస్కరణలకు పూనుకున్నాడు .కేరళలో నారాయణ గురు శ్రీ నారాయణ ధర్మ పరిపాలన మండలిని ఏర్పాటు చేసి నిమ్న వర్గాల

హక్కులకోసం దేవాలయ ప్రవేశం కోసం ఉద్యమాన్ని నడిపించాడు. మద్రాసులో రామస్వామి పెరియార్ నాయకత్వంలో ఆత్మ గౌరవ పోరాటం , ఆది -ద్రావిడ మహా సభ ,బెంగాల్ లో ముకుంద్ బిహారీ ,పంజాబ్ ప్రాంతంలో ఆది -ధర్మ  వంటి సంస్థలు దళితులను చైతన్య వంతులను చేసి కుల రాక్షసి కోరలను పీకివేయడానికి కావలసిన భావ ప్రేరణను కల్పించాయి .అదే విధంగా హైదరాబాద్ సంస్థానములో భాగ్యరెడ్డి వర్మ ,అరిగె రామస్వామి ,బి.యస్ వెంకట్ రామ ,బత్తుల శ్యామ్సుందర్ వంటి సంస్కర్తలు ఆది- హిందూ ఉద్యమం ,మాన్య సంఘం , ఆది -అరుంధతీయ సభ వంటి సంస్థలు స్థాపించి దళితులను చైతన్య వంతులు చేయడానికి కృషి చేశారు .20 వ శతాబ్దంలో డా .బి ఆర్ అంబేద్కర్ దళిత ఉద్యమానికి నాయకత్వం వహించాడు .డా .బి ఆర్ అంబేద్కర్ . వేలాది సంవత్సరాలుగా  భారతీయ సమాజాన్ని పట్టి పీడిస్తున్న సామాజిక అసమానతలు ,వర్ణ వివక్షతను రూపుమాపడానికి ఎంతో కృషి చేశాడు .

**హైదరాబాద్ స్టేట్ లో  దళితఉద్యమం - భాగ్యరెడ్డివర్మ (1888-1939 ):-**హైదరాబాద్ సంస్థానంలో దళితులకు జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నిస్తూ ,అంటరానితనానికి ,కుల వివక్షతకు వ్యతిరేకంగా ఆది -హిందూ ఉద్యమం ప్రారంభమైనది .ఈ ఆది -హిందూ ఉద్యమానికి నాయకుడు భాగ్యరెడ్డివర్మ .భాగ్యరెడ్డివర్మ మాదరి వెంకయ్య ,రంగమాంబ దంపతులకు 1888 మే 22 వ తేదీన హైదరాబాదులో జన్మించాడు .తలిదండ్రులు ఇతనికి భాగయ్య అనే పేరును పెట్టారు. రెడ్డి అనే పదం రేడు అను పదం నుంచి వచ్చింది. రేడు అంటే పాలకుడు .దళితులు పురాణం కాలంలో భారతదేశానికి పాలకులైనందున రెడ్డి అను పదం ఉండుట సముచితమని భావించి వారి కుటుంబం గురువు, భాగయ్య పేరును భాగ్యరెడ్డి గా నామకరణం చేశాడు .భాగ్య రెడ్డి తండ్రి చిన్నతనంలోనే మరణించటంతో తల్లి ఐదుగురు సంతానాన్ని చిన్న కిరాణా కొట్టు నడుపుకుంటూ పోషించింది .ఇంట్లో వచ్చిన చిన్న గొడవ వల్ల భాగ్య రెడ్డి గోవాలోని క్యాథలిక్ కుటుంబానికి సేవకుడుగా పనిచేశాడు. ఆ కుటుంబ సహాయంతో విద్యాభ్యాసం పూర్తి చేశాడు .భాగ్యరెడ్డి విద్యుత్ శాఖలో ఎలక్ట్రీషియన్ గా కొంత కాలం పనిచేశాడు ఆతరువాత కొంతకాలం ఆర్యసమాజంలో పని చేసాడు.ఆర్య సమాజానికి చేసిన సేవలకు గుర్తింపు గా వర్మ అనే బిరుదును ప్రదానం చేసింది . దీనితో ఆయన పేరు భాగ్యరెడ్డి వర్మగా మారినది .

దళితులలో సామాజిక చైతన్యం తీసుకురావటానికి 1906 సం.లో భాగ్యరెడ్డి వర్మ హైదరాబాద్ లోని ఇసామియా బజారులో జగన్ మిత్ర మండలి ని స్థాపించాడు .తెలంగాణాలో ఇదే మొట్ట మొదటి దళిత సంస్థ . ఈ ఉద్యమం తొలి దశలో భాగ్యరెడ్డి వర్మ ,అరిగె రామస్వామిలు ప్రముఖ పాత్ర పోషించారు .జగన్ మిత్ర మండలి ఆధ్వర్యంలో భాగ్యరెడ్డి వర్మ హరికథలు చెప్పించేవాడు .ఈ హరికథలు వినడానికి దళితులు విరివిగా హాజరయ్యేవారు .హరికథ ప్రారంభంలోగాని ,చివరగాని భాగ్యరెడ్డి వర్మ దళితుల

సమస్యలపై ఉపన్యసించి దళితులను చైతన్యవంతులను చేసేవాడు .ఈ సమావేశంలో దళితులే భారతదేశమూల వాసులని ,ఆర్యులు మధ్య ఆసియా ప్రాంతం నుంచి బ్రతుకు దెరువు కోసం వలసవచ్చారని దళితులకు అవగాహన కల్పించే వాడు. దళితుల వెనుకబాటు తనానికి వారి అమాయకత్వం ,అవిద్యే కారణమని వివరించేవాడు. అలాగే భాగ్యరెడ్డివర్మ ఆర్యుల ఆధిపత్యాన్ని వ్యతిరేకించి భారత దేశ మూలవాసులైన దళితుల హక్కుల గురించి అవగాహన కల్పించాడు. దళితులలో ఉప -కులాల మధ్య ఐక్య మత్యాన్ని పెంపొందించటానికి వర్మ సామూహిక ప్రీతి భోజనం కార్యక్రమాలు నిర్వహించేవాడు .

భాగ్యరెడ్డివర్మ 1911 సం.లో మన్య సంఘం స్థాపించాడు. ఈ సంఘం ద్వారా మద్యపాన వినియోగాన్ని ,పశు వధను ,సాంఘిక దురాచారాలైన జోగిని వ్యవస్థను ,బాల్య వివాహాలను నిర్మూలించటానికి కృషి చేశాడు .మన్య సంఘం ఆధ్వర్యంలో రీడింగ్ రూములు (గ్రంథాలయం) ఏర్పాటు చేసి ,అందులో ఆంధ్ర పత్రిక ,దీనబంధు మొ.పత్రికలను అందుబాటులో ఉంచారు . అరిగె రామస్వామి సికింద్రాబాద్ లోని ఘస్ మండిలో మరొక మాన్య సంఘం ను స్థాపించాడు. దేవదాసి ,జోగిని ,బసవి అనే సాంఘిక దురాచారాలను రూపుమాపటానికి భాగ్యరెడ్డి వర్మ ''ఆది-హిందూ మృణాళిని నివారణ మండలిని" స్థాపించాడు. 1912 సం. లో దళితులలో మాంసాహారాన్ని మాన్పించడానికి ,శాకాహారాన్ని ప్రచారం చేయడానికి ,"అహింస సమాజాన్ని" స్థాపించాడు . దీని పేరును తరువాత "జీవరక్ష జ్ఞాన ప్రచార మండలి" గా మార్చడం జరిగింది .

భాగ్యరెడ్డివర్మ హైదరాబాద్ లోనే గాక ,ఆంధ్రప్రాంతంలో కూడా దళితుల ఆత్మగౌరవ ఉద్యమానికి ఆద్యుడైనాడు .1917 సం.లో గూడూరు రామచంద్ర రావు బెజవాడలో ప్రథమ ఆంధ్ర పంచమ సందస్సు ఏర్పాటు చేశాడు .ఈ సమావేశానికి భాగ్యరెడ్డి వర్మ అధ్యక్షత వహించాడు . వర్మతన అధ్యక్ష ఉపన్యాసంలో పంచమ శబ్ధాన్ని ఖండించాడు .పంచమ శబ్దం పురాణాలలో వేదాలలో లేదని ,అగ్రకుల హిందువుల ప్రయోజనాలను కాపాడుకోవడానికి దానిని సృష్టించారని చెప్పాడు ,ఇక నుంచి పంచమ ,పరయాలుగా పిలువబడే దళితులను ఆది-ఆంధ్రులుగా పిలవాలని తీర్మానించాడు .

భాగ్యరెడ్డివర్మ నిరంతర కృషి వలన మద్రాసు ప్రభుత్వం స్పందించి 1922 మర్చి 25 వ తేదీన జి. ఓ 817 ను విడుదల చేసింది. ఈ ఉత్తర్వు ప్రకారం ''దక్షిణ భారతాన నివసిస్తున్న ప్రాచీన జాతుల్ని పంచమ ,పరాయలుగా పిలవటం నిలిపివేయాలని, ఆ పదాలను ప్రభుత్వ రికార్డుల నుంచి తొలగించాలని ,తమిళనాడు ప్రాంతంలో ఆది-ద్రావిడ ,తెలుగు ప్రాంతాలలో ఆది -ఆంధ్రులుగా పిలవాలని

స్పష్టం చేసింది . వర్మ చేసిన ప్రయత్నం వల్ల హైదరాబాద్ లోనే నిజాం ప్రభుత్వం 1931 జనాభా లెక్కలలో అంటరాని వర్గాలను (మాల,మాదిగ , థేరా ,చమార్) ఆది -హిందువులుగా పేర్కొన్నది .

1921 సం. రం హైదరాబాద్ చరిత్రలో కీలక మైనది దక్షిణ భారతదేశంలో ప్రారంభమైన బ్రాహ్మణ వ్యతిరేక ఉద్యమ ప్రభావంతో భాగ్యరెడ్డివర్మ తన మాన్య సంఘాన్ని "ఆది-హిందూ -సామాజిక సేవా సమాఖ్య" గా నామకరణం చేశాడు. ఈ సందర్భంగా అంటరానివారిని ఆది-హిందువులుగా పేర్కొన్నాడు . మొదటి సదస్సు A .T .J పాపన్న అధ్యక్షతన హైదరాబాద్ లో నిర్వహించారు .ఈ సమావేశానికి బొంబాయి , పూణే ,కరాచీ ,అకోలా,అమరావతి ,నాగపూర్, మద్రాసు ,కోస్తా ప్రాంతాల నుంచి దళిత ప్రతినిధులు హాజరైనారు .ఈ సదస్సు లో దళిత నాయకుడు కుసుమ ధర్మన్న 'మాకొద్దీ నల్ల దొరతనం ' అనే పాటను పాడారు.ఈ సమావేశంలో చర్చ లు తెలుగు హిందీ భాషలలో జరిగాయి .రెండోరోజు అన్ని కులాలకు చెందిన 900 మంది సహ పంక్తి భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. .1921 నుంచి 1924 వరకు వరుసగా నాలుగు ఆది-హిందూ మహా సభలను నిర్వహించాడు .అరిగె రామస్వామి సికింద్రాబాద్ లో "ఆది - హిందు జాతీయోన్నతి సభను" స్థాపించాడు .1933 కల్లా ఆది-హిందూ సామాజిక సేవా సమాఖ్య ఆధ్యర్వంలో 26 పాఠశాలలు ప్రారంభమయ్యాయి వీటిలో 2600 మంది విద్యార్థులకు చదువు చెప్పించారు. భాగ్యరెడ్డి వర్మ స్మారకంగా ఆయన కుమారుడు మాదరి భాగ్యగౌతమ్ భాగ్యస్మారక బాలబాలికల పాఠశాలను స్థాపించాడు .

1923 సం.లో భాగ్యరెడ్డి వర్మ 35 మంది స్వచ్ఛంద కార్యకర్తలతో "స్వస్తిక్ దళ్ " అనే సేవా సంస్థను స్థాపించి నిరుపేదలకు ,అనాధలకు సేవచేశాడు .వీరు రెడ్ క్రాస్ సొసైటీ మాదిరిగా సామాజిక సేవాకార్యక్రమాలొ పాల్గొనేవారు .స్వస్తిక్ దళ్ గుర్తింపు చిహ్నం ఆరెంజ్ రంగులో గల స్వస్తిక్ .ఈ స్వచ్ఛంద సంస్థ కార్యకర్తలు హైదరాబాద్ దాని పరిసర ప్రాంతాలలో ప్లేగు ,కలరా వ్యాధి సోకినప్పుడు ఆ వ్యాధిబారిన పడినవారిని ఆదుకున్నారు .1925 సం.లో మరోసారి హైదరాబాద్ లో అంటు వ్యాధి సోకింది. ఈ సమయంలో దళ్ కార్యకర్తలు అనాథలను అందుకోవడం ,అనారోగ్యానికి గురైన వారిని ఆసుపత్రులలో చేర్పించడం ,చనిపోయిన వారి శవాలకు దహన సంస్కారాలు నిర్వహించే వారు. స్వస్తిక్ దళ్ కార్యకర్తలు కాకినాడలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశాలలోను ,గుడివాడలో జరిగిన గోవధ నిషేధ సమావేశాలలో కూడా స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలలో పాల్గొన్నారు .

1914 వరకు భాగ్యరెడ్డివర్మ ఆర్యసమాజ కార్యక్రమాలలో పనిచేయడమే కాకుండా అనేక మంది దళితులను ఇందులో చేర్పించాడు .1914 సం.లో జరిగిన ఆర్యసమాజ వార్షిక సమావేశంలో ఒక వ్యక్తి చండాలులకు వేద పఠనమా? అని అవహేళన చేయటంతో భాగ్యరెడ్డి వర్మ ఆర్యసమాజం నుంచి

తప్పుకున్నాడు .బ్రహ్మ సమాజం యొక్క వేదాల ఆధిక్యత ను ప్రశ్నించటం , యజ్ఞో పవీతాన్ని త్యజించటం వంటి భావాలకు ఆకర్షితుడై భాగ్యరెడ్డి వర్మ బ్రహ్మ సమాజం వైపు మొగ్గు చూపాడు .ఆర్యసమాజం ,బ్రహ్మ సమాజం ఏవి దళితులకు గౌరవాన్ని ఇచ్చేవి కావని అర్థం చేసుకొని భాగ్యరెడ్డి వర్మ బౌద్ధమతాన్ని ని స్వీకరించాడు .భాగ్యరెడ్డివర్మ బుద్ధుని జయంతిని పురస్కరించుకొని 1913 నుండి 1938 వరకు ప్రతి సంవత్సరం వైశాఖ పౌర్ణమి రోజున బుద్ధజయంతి ని నిర్వహించేవాడు .తన ఏకైక కుమారునికి గౌతమ్ అని పేరు పెట్టుకున్నాడు .

భాగ్యరెడ్డి వర్మ ''భాగ్యనగర్ " అనే పత్రికను స్థాపించాడు. భాగ్యరెడ్డి వర్మ వ్రాసిన ''వెట్టి '' నవలను ధారావాహికంగా భాగ్యనగర్ ప్రతికలో ప్రచురించాడు .

భాగ్యరెడ్డి వర్మ ఆది-హిందూ అభ్యున్నతికి అలుపెరగని పోరాటం చేసి భారతదేశంలో అనేక చోట్ల ఆది-హిందూ వాణిని వినిపించాడు . ఆయన తన జీవిత కాలంలో 3348 ఉపన్యాసాలు ఇచ్చినట్లు కృష్ణస్వామి ముదిరాజ్ తన పుస్తకంలో పేర్కొన్నాడు .భాగ్యరెడ్డి వర్మ 1939 ఫిబ్రవరి 9 న క్షయ వ్యాధితో హైదరాబాదులో మరణించాడు .అతని మరణం ఆది-హిందూ ఉద్యమానికి, దళిత జాతికి తీరనిలోటైనది.

<u>**గమనించిన అంశాలు :**</u>అసఫ్ జాహి వంశస్థులు హైదరాబాద్ సంస్థానాన్ని 224 సం.రాలు పరిపాలించారు. .హైదరాబాద్ సంస్థానాన్ని పరిపాలించిన నిజాం -ఉల్-ముల్క్ మొదలుకొని మీర్ ఉస్మాన్ అలీఖాన్ వరకు అందరు నవాబులు నిరంకుశంగా పరిపాలన చేశారు . నిజాంల పరిపాలన కాలంలో ఉద్యోగులకు జీతాలు చెల్లించలేని పరిస్థితి ,బ్రిటిష్ వారికి 50 లక్షల రూపాయల వరకు అప్పుపడటం చూస్తే, నిజాం ప్రభువులు ప్రజల కోసం ,నిమ్న జాతుల కోసం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు అంటూ ఏమీలేవు .బ్రాహ్మణులు ,శూద్రులు జమీందారుల ,దేశ్ ముఖ్ ,దేశ్ పాండేల రూపంలో ఆధునిక యుగంలో భూస్వామ్య వ్యవస్థను కొనసాగించారు .ఒకవైపు ఐరోపా దేశాలలో 18 శతాబ్దం నుంచి స్వేచ్ఛ ,సమానత్వం , సౌభ్రాతృత్వం, జాతీయత ,ప్రజాస్వామ్యం వంటి ఉన్నత ఆశయాల వైపు పయని స్తుంటే హైదరాబాద్ సంస్థానంలో కరుడుగట్టిన భూస్వామ్య వ్యవస్థ ఛాయలు మనం చూడవచ్చును ,దీనికి చివరి నవాబు మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ కొంత మినహాయింపు.మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ కాలంలో కూడా మాత వాసనతో కంపు వాసనా ఛాయలు చూడవచ్చును .నిజాం పాలన అగ్ర వర్ణాల ప్రయోజనాలు కాపాడినదని చెప్పవచ్చు .వెట్టిచాకిరి చేయటం అమానుషమని ఏడవ నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ వెట్టి చేసిన వారికి ఇనాంలు ఇవ్వాలని జారీచేసిన ఫర్మాన కాగితాలకే పరిమితమైనది .ఫలితంగా వెట్టి కులాలకు ఫలితాలు అందలేదు. భాగ్యరెడ్డి వర్మ కృషి వలన నిజాం ప్రభువు నిమ్న జాతుల వారిని ఆది - హిందువు లుగా గుర్తించారు .దీనిని మనం చారిత్రక వాస్తవంగా చూడవచ్చును. నిమ్న జాతులు ఈ దేశమూలవాసులని ,ఆర్యులు బ్రతుకు దెరువు కోసం మధ్య ఆసియా

ప్రాంతం నుంచి మనదేశం వలసవచ్చారనేది నిర్వివాదం. దీనికి కొనసాగింపు గానే నిజాం ప్రభుమ దళితులను ఆది-హిందువులుగా గుర్తించారని అర్ధం చేసుకోవాలి -అగ్రవర్ణాలు కొన్ని వేల సం .రాలుగా దళితులును విద్యకు దూరంగా ఉంచారు. ఇందుకు భిన్నంగా నవాబు మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ సంవత్సరానికి రెండున్నర కోట్ల రూపాయలు నిమ్న వర్గాల సంక్షేమ కార్యక్రమాలకు ,విద్య పై ఖర్చు చేశాడు .1945 నాటికి నిమ్న జాతుల కోసం 186 పాఠశాలలు ఏర్పటు చేశారు .ఇందులో 8,764 మంది నిమ్న జాతుల విద్యార్థులు తెలుగు మాధ్యమంలో విద్య అభ్యసించారు .ఇందులో చదుమకున్న విద్యార్థులు రైల్వే రంగం లో చిన్న చిన్న ఉద్యోగాలు పొందారు .తెలంగాణాలో 10,65,153 మంది దళిత జనాభా లో 8,764 మందికి విద్యాభ్యాసం కలిగించడమంటే మహా సముద్రంలో నీటి బిందుమ వంటిది .

**ముగింపు :**19,20 వ శతాబ్దం లో వచ్చిన దళిత ఉద్యమాలు దళితులకు విద్య ,ఉద్యోగ ,రాజకీయ రంగాలలో రిజర్వేషన్ల పేరుమీద కొంతవరకు సాధికారత ప్రయత్నం జరిగింది. దీనంతటికి కారణం 20వ శతాబ్దం లో ఉద్యమించిన దళిత నాయకుడు డా.బి.ఆర్ అంబేద్కర్.

డా.బి.ఆర్ అంబేద్కర్ వంటి దళిత నాయకుల కృషి వలన దళితులకు విద్య ,ఉద్యోగాలలో రిజర్వేషన్లను రాజ్యాగంలో పొందుపరచడం జరిగింది .అలాగే యస్.సి ,యస్.టి వర్గాలకు అధికారాన్నికి చేరుమనలోకి తీసుకువెవటానికి ప్రత్యేక నియోజక వర్గాలను ఏర్పాటు చేయనైనంది .ఈ దేశంలో అత్యధిక జనాభా బహుజనులు .వీరి జనాభా 95 % ఈ దేశంలో అత్యధిక జనాభా కలిగి న బహుజనులు తమకు రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కు ను సద్వినియోగం చేసుకొని అధికారంలోకి రావాలి.ఉత్తర ప్రదేశ్ లోదళితులు బహుజనుల పేరుతో అధికారాన్ని కైవసం చేసుకున్నారు. ఈ పద్ధతి దేశమంతటా విస్తరించి అన్ని రాష్ట్రలలోనూ ,దేశంలోనూ బహుజనులు అధికారాన్ని కైవసం చేసూకోవాలి. అప్పుడే దళితుల నిమ్న వర్గాల వారు ఆత్మ గౌరవం తో జీవించగలరు. కామన బహుజనులు ''ఓట్లు మావి -సీట్లు మావి -అధికారం మాది - అనే నినాదంతో ముందుకెళ్ళాలి భారత దేశ సాంస్కృతి క పునరుజ్జీవన పితామహుడుగా రాజా రామ్ మోహన్ రాయ్ ని పేర్కొనగా ,భాగ్యరెడ్డి వర్మ ను తెలంగాణ దళిత ఉద్యమ పితామహుడు వర్ణిస్తారు .

**References**


China Rao,Yaganti : Dalit Movemnet in Andhrapradesh : A Historical Outline of Hundred years, IHR ,March 2016

Ghanshyam shah : Social Movements and the State , sage publication,Delhi 2002

Goil onvedt : Dalit and Democratic Revolution , sage publication,Delhi 1994

రంగారామ .కె (ed ) :భారతీయ సమాజం -కోర్సు -II డా .బి ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ,హైదరాబాద్ 2016


రవీంద్ర శాస్త్రి పి (ed ) : రాజనీతి శాస్త్రాల ,తెలుగు అకాడమీ హైదరాబాద్ ,2015

Rajashekar shetty V .T :Dalit Movement in Karnataka , Madras, The Diocesan Press 1978

సత్యనారాయణ .ఏ (ed ) : తెలంగాణ చరిత్ర-సంస్కృతి తెలుగు అకాడమీ . హైదరాబాద్ ,2016 చంద్ర (10 +2 ) అకాడమీ హైదరాబాద్,2015

http:p||shodhganga ,inflibent-chap-I ‘’Dalit Movement in Telangana’’

Venkata Swamy P.R Our Struggle for Emanicipation



Bhagya Reddy Varma (1888-1939)


ĀDI-HINDU BHAVAN


BHAGYA MEM
GIRLS HIGH S
భాగ్య స్మారక బాలికల